

గుడికి రూ.4 లక్షల విరాళం

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ కొండ పైన రామలింగేశ్వరస్వామి గుడి పునర్నిర్మాణానికి నరసరావుపేట రోడ్డులోని బాలాజీ కోల్డ్ స్టోరేజ్ రూ. 4లక్షలు అందించింది.



విశ్వేశ్వరస్వామి కల్యాణం

పాత గుంటూరు: బ్రాడీపేట రెండో లైనులోని గౌరీ విశ్వేశ్వరాలయంలో స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా శుక్రవారం కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

నగరవనం ఏర్పాట్ల పరిశీలన



చిలకలూరిపేటటౌన్: బొప్పూడి వెంకటేశ్వర స్వామి కొండ చుట్టూ తలపెట్టిన నగరవనం ఏర్పాట్లను పల్నాడు కలెక్టర్ లోతేటి శివశంకర్ శుక్రవారం రాత్రి పరిశీలించారు. వనం ఏర్పాటుకు భూమిని పరిశీలించారు. పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

పింఛన్ల పంపిణీ 99.17 శాతం పూర్తి



నరసరావుపేట: జిల్లాలో సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ 99.17 శాతం పూర్తయింది. మొత్తం 28 మండలాల్లో అత్యధికంగా సత్తెనపల్లి మున్సిపాలిటీలో 99.48 శాతం పూర్తికాగా, అత్యల్పంగా నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్ల మండలంలో 98.84 శాతం జరిగింది. జిల్లాలో ఈ నెలకు 2,82,179 మందికి పింఛన్లు అందజేయాల్సి ఉండగా ఐదో తేదీ గురువారం రాత్రి నాటికి 2,79,853 మందికి అందజేసినట్లు డీఆర్‌డీఏ పీడీ బాలూ నాయక్ వెల్లడించారు. మొత్తం లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము రూ.78,35,59,500 అందజేయాల్సి ఉండగా 77,70,69,500లను సచివాలయ వెల్ఫేర్ ఉద్యోగులు, వలంటీర్లు కలిసి పంపిణీ చేశారు.

టీడీపీ ర్యాలీకి అనుమతుల్లేవు

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): ఈనెల ఏడో తేదీన తెలుగుదేశం పార్టీ గుంటూరు నగరంలో తలపెట్టిన ర్యాలీకి ఎటువంటి అనుమతుల్లేవని గుంటూరు పశ్చిమ డీఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ ఉమ్మడి జిల్లాలోని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు శనివారం గుంటూరు లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి మార్కెట్ కూడలిలోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు తలపెట్టిన ర్యాలీకి ప్రభుత్వ, పోలీస్ అనుమతుల్లేవని డీఎస్పీ వెల్లడించారు. జిల్లాలో 30 పోలీస్ చట్టం, 144 సీఆర్‌పీసీ ఆర్డర్స్ అమల్లో ఉన్నాయని వివరించారు. నిబంధనలు మీరి ఎవరైనా ర్యాలీ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

యార్డులో 27,490 బస్తాల మిర్చి విక్రయం



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 24,052 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 27,490 బస్తాల అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.23,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి 26,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.13,000 నుంచి రూ.22,000 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.9,500 నుంచి 25,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,500 నుంచి రూ.14,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 8,068 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

9న వైఎస్సార్ సీపీ ప్రతినిధుల సభ



సాక్షి ప్రతినిధి, విజయవాడ: విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈనెల 9న వైఎస్సార్ సీపీ ప్రతినిధుల సభ జరగనుంది. సభకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈనేపథ్యంలో సభకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం శుక్రవారం పరిశీలించారు. డీసీపీ విశాల్‌గున్నీతో కలిసి పోలీస్ అధికారులతో సమీక్షించారు. వేదిక, ప్రజాప్రతినిధులు వచ్చే ప్రవేశ మార్గాలు, వాహనాల పార్కింగ్ వంటి విషయాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏడీసీపీ ప్రసాద్, ఏసీపీలు భాస్కరరావు, వెంకటనారాయణ. సీఐలు, గుణరాం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శుక్రవారం క్వింటా నిమ్మకాయల కనిష్ట ధర రూ.2,800, గరిష్ట ధర రూ.4,300, మోడల్ ధర రూ.3,400 వరకు పలికింది.

కాలం కలిసొచ్చే

లంక భూములకు ఐదేళ్ల లీజు

లంక కష్టాలు పటా'పంచ'లు



ఈయన పేరు అద్దేపల్లి జక్రయ్య. కొల్లిపర మండలం అన్నవరం వాసి. ఈయనకు ఎకరం లంక పొలం ఉంది. మరో రెండెకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తుంటారు. వరద వచ్చినా, గాలివాన వచ్చినా నష్టపోతున్నారు. పొలం ప్రభుత్వ వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాకపోవడంతో పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ రావడం లేదు. ఇప్పుడు ఐదేళ్లకు లీజు పట్టాలు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో జక్రయ్య ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కొల్లిపర మండలంలోని లంక పొలంలో పనిచేస్తున్న రైతులు

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వ వరం
- కొల్లిపర గ్రామాల్లో పూర్తయిన సర్వే
- 410 మంది రైతుల గుర్తింపు
- 250 ఎకరాలకు ఐదేళ్లకు పట్టాలు
- త్వరలో పంపిణీకి రంగం సిద్ధం

సాక్షి ప్రతినిధి, గుంటూరు: ఇక కృష్ణానదీ లంక భూముల్లో వ్యవసాయం చేస్తున్న రైతుల కష్టాలు తీరనున్నాయి. వీరి బతుకులు బాగుచేసేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నడుం బిగించింది. ఇప్పటివరకు లంక భూముల్లోని రైతులకు పట్టాలు లేవు. దీనివల్ల వరదల సమయంలో నష్టపోతే పరిహారం రావడం లేదు. పంట రుణాలూ అందడం లేదు. ఈ పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ఐదేళ్లకు లీజు పట్టాలు ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

లంక భూముల్లో మూడు రకాలు

గుంటూరు జిల్లా పునర్విభజన తర్వాత కొల్లిపర మండలం అన్నవరం, బొమ్మువానిపాలెం గ్రామాల్లో మాత్రమే లంక భూములు ఉన్నాయి. వీటిల్లో రైతులు దశాబ్దాలుగా వ్యవసాయం చేసుకుంటున్నా పట్టాలు ఇవ్వడం సాంకేతికంగా కుదరని పరిస్థితి. నదీ పరీవాహక భూముల క్లాసిఫికేషన్‌లో మూడు రకాలు ఉన్నాయి. ఏ రకం కరకట్టకు దగ్గరగా ఉండి ముంపునకు గురికానివి. బీ రకం వరదలు వచ్చినప్పుడు కొద్దిపాటి ముంపునకు గురయ్యేవి. సీ రకం వరదొస్తే పూర్తిగా ముంపునకు గురయ్యేవి. కొల్లిపర మండలంలో ఉన్న లంక భూములన్నీ సీ కేటగిరి కిందకే వస్తాయి. వరదొస్తే ఈ భూములు పూర్తిగా మునిగిపోతాయి.

దీంతో ఈ భూములకు వాల్టా చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వడం కుదరదు. ఈ నేపథ్యంలో ఈ భూములను సర్వే చేసి వాటిని వెబ్‌ల్యాండ్‌లోకి ఎక్కించి రైతులకు ఐదేళ్లపాటు లీజు పట్టాలు ఇవ్వాలని జిల్లాస్థాయి కమిటీలో నిర్ణయించారు. ప్రస్తుతం ఈ భూముల్లో పసుపు, అరటి, కాయగూరలు, కర్రపెండలం తదితర పంటలు పండిస్తూ వస్తున్నారు.

గుంటూరు జిల్లాలో లంక భూములు ఇవీ..

గ్రామం	విస్తీర్ణం(ఎకరాల్లో)	రైతులు
అన్నవరం	67.72	182
బొమ్మువానిపాలెం	182.56	228

త్వరలోనే లీజు ఒప్పందాలు



లంక భూముల్లో ఉంటున్న వారికి త్వరలోనే ఐదేళ్ల పాటు లీజు అగ్రిమెంట్ చేయనున్నాం. ఇప్పటికే లంక గ్రామంలో రెవెన్యూ, జలవనరుల శాఖ, రివర్ కన్సర్వేటర్‌తో సర్వే చేయించాం. 250.28 ఎకరాల్లో 410 మంది లబ్ధిదారులను గుర్తించాం. జిల్లా కమిటీలోనూ నిర్ణయం తీసుకున్నాం. వారికి లీజు అగ్రిమెంట్లు సిద్ధం చేస్తున్నాం.

–జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్

మంచిరోజులొస్తున్నాయ్



దశాబ్దాలుగా వ్యవసాయం చేస్తున్నా ఏనాడూ మమ్మల్ని పట్టించుకున్న వారు లేరు. వరదలొస్తే పంట పూర్తిగా దెబ్బతిని ఇబ్బందులు పడుతున్నాం. కనీసం నష్టపరిహారం గానీ, బ్యాంకు రుణాలు కానీ రాని పరిస్థితి ఉంది. లీజు అగ్రిమెంట్ ఇస్తే మంచి రోజులొచ్చినట్టే. మా బతుకులు మారతాయి.

– మునిపల్లిరాజు, అన్నవరం

రీసర్వే పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

జేసీ శ్యాంప్రసాద్

ముప్పాళ్ల(సత్తెనపల్లి): జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా జరుగుతున్న భూముల రీసర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. మొదట విడతగా ఎంపికైన ఆరు రెవెన్యూ గ్రామాల్లో ఎంత మేర పూర్తిచేశారో రికార్డులు పరిశీలించారు. వెబ్‌ల్యాండ్ డేటా, గ్రౌండ్ డేటాను సరిచూసుకోవాలని సూచించారు. సర్వే పూర్తయిన డేటాను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తే సర్వే నంబర్ మొత్తం కొలతలు వేసి అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత సర్వే సిబ్బందిపై ఉందన్నారు. లంకెలకూరపాడు గ్రామంలో మొత్తం 670 ఎకరాల్లో సర్వే పూర్తి అయినట్లు తహసీల్దార్ భవానీశంకర్ తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీకాంత్, ఆర్ఐ పవన్‌కుమార్, వీఆర్వో సుమతి, విలేజి సర్వేయర్లు పాల్గొన్నారు.



లంకెలకూరపాడు గ్రామంలో రీసర్వేను పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా జేసీ శ్యాంప్రసాద్

క్రీడలతో మానసికోల్లాసం

- గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి
- డీఆర్‌ఎం క్రికెట్ టోర్నీ ప్రారంభం

గుంటూరు రూరల్: క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం సిద్ధిస్తుందని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నల్లపాడులోని డీఆర్‌ఎం మైదానంలో గుంటూరు రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో జరుగుతున్న డీఆర్‌ఎం కప్–2023 ప్రారంభోత్సవంలో కలెక్టర్ గుంటూరు డివిజన్ రైల్వే మేనేజర్ రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు. తొలుత కలెక్టర్‌తోపాటు డీఆర్‌ఎం జ్యోతి ప్రజ్వలన చేసి, బెలూన్లు ఎగరవేసి పోటీలను ప్రారంభించారు. డీఆర్‌ఎం రామకృష్ణ బౌలింగ్ చేయగా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి కొద్దిసేపు బ్యాటింగ్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కొంతకాలంగా మంచి ఉద్యోగాలలో స్థిరపడాలన్న ఉద్దేశంతో విద్యార్థులు ఉదయం నుంచి రాత్రి వరకు చదువుకే పూర్తి సమయం కేటాయించి క్రీడలను నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం క్రీడల ప్రాధాన్యం తెలుసుకుని అందరూ ఆటల్లో పాల్గొనాలని సూచించారు. రైల్వేశాఖ ఉద్యోగులతోపాటు, ఇతర కేంద్ర ప్రభుత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులలో క్రీడాస్ఫూర్తి పెంచడానికి తొలిసారిగా డీఆర్‌ఎం కప్ 2023ను నిర్వహిస్తున్నందుకు డీఆర్‌ఎం రామకృష్ణను, రైల్వే డివిజన్ అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు వివరించారు. గుంటూరు డీఆర్‌ఎం రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు పెంచాలన్న లక్ష్యంతో డీఆర్‌ఎం కప్–2023ను నిర్వహిస్తున్నామన్నారు. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు జిల్లాలు, తెలంగాణలోని రెండు జిల్లాల్లో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రికెట్‌లో 13 జట్లు, వాలీబాల్‌లో 15 జట్లు, బాడ్మింటన్‌లో 25 జట్లు పాల్గొంటాయని వివరించారు. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎంలు సైమన్, శ్రీనివాస్, సీనియర్ డీసీఎం దినేష్ కుమార్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ లక్ష్మి, ప్రభాకర్ రాజు పాల్గొన్నారు.



కలెక్టర్ జిఖేల్ : బ్యాటింగ్ చేస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి







ఆరోగ్య భాగ్యం

పేదలకు ఆరోగ్య భాగ్యం కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉమ్మడి గుంటూరు జిల్లాలో దిగ్విజయంగా సాగుతోంది. బొల్లాపల్లి మండలం మూగచింతలపాలెం, నరసరావుపేటలోని లింగంగుంట్ల, పెదకాకానిలో శుక్రవారం జరిగిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. పేద ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉచితంగా వైద్యసేవలు పొంది, మందులు అందుకున్నారు.

- సాక్షి, నెట్‌వర్క్

చెరువులను పూర్తిగా నింపండి



నాగులపాడు చెరువును పరిశీలిస్తున్న జేసీ రాజకుమారి, పక్కన డెప్యూటీ కలెక్టర్ శాంతి

గుంటూరు జేసీ రాజకుమారి ఆదేశం

పెదనందిపాడు: గ్రామాల్లోని చెరువులను అవకాశం ఉన్నంత వరకు పూర్తిగా నీటితో నింపాలని, ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. గతంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో నీరు బాగుండటం లేదని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం పెదనందిపాడు, నాగులపాడు గ్రామాల్లోని చెరువులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగించుకుని చెరువులను నింపాలని, వాటిని పూర్తిగా ఫిల్టర్ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా వారి అవసరాలకు అనుగుణంగా అందించాలన్నారు. నాగులపాడు గ్రామంలో ఉన్న ఖాళీ స్థలంలో నాలుగు ఎకరాల్లో చెరువు తవ్వించడం వలన ప్రజలకు చాలా ఉపయోగం ఉంటుందని గ్రామస్తులు సూచించారు. అప్పాపురం చానల్ నుంచి నీరు వస్తే ఈ చెరువు ద్వారా గ్రామంలోని చెరువుకు నీరు అందించడం సులువు అవుతుందని గ్రామస్తులు బండి వెంకట శివరావు, పాటిబండ్ల రాంబాబులు జేసీకి వివరించారు. ఈ స్థలం ప్రస్తుతం పీఏఎస్ కళాశాల ఆధీనంలో ఉన్నదని, దీనిని ఎవరూ ఉపయోగించడం లేదని, ఈ ప్రాంతంలో చెరువు తవ్విస్తే చాలా ఉపయోగాలు ఉన్నట్లు జేసీకి వివరించారు. దీనిపై పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాలని జేసీ సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట డెప్యూటీ కలెక్టర్ కె.శాంతి, తహసీల్దార్ సుభాని, పీఏస్ నాగయ్య వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులపై ఆసక్తి ఉన్న రైతులు, అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ నుంచి ప్రారంభం కానున్న ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులైన చిరుధాన్యాలు, పట్టుపురుగుల పెంపకం, వర్మి కంపోస్ట్, బయో ఫెర్టిలైజర్స్ కోర్సులకు ఆన్‌లైన్‌లో అవకాశం కల్పించినట్లు చెప్పారు. కోర్సుల తరగతులు 8 వారాల పాటు(2 నెలలు) ఉంటాయని చెప్పారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఆండ్రాయిడ్ ఫోన్ కానీ, ట్యాబ్ కానీ, కంప్యూటర్ కానీ కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఒక్కొక్క కోర్సుకు ఫీజు రూ.1500 చొప్పున చెల్లించి అక్టోబర్ చివరిలోగా పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను గానీ, 8008788776, 8309626619, 9110562727 నంబర్లలో పనివేళల్లో మాత్రమే సంప్రదించాలని కోరారు.

దుర్గమ్మకు బంగారు మంగళ సూత్రాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు విజయవాడ ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన మహేశ్వర్ రెడ్డి దంపతులు బంగారపు మంగళ సూత్రాలను శుక్రవారం విరాళంగా సమర్పించారు. సుమారు 214 గ్రాముల బంగారంతో తయారు చేసిన రెండు మంగళ సూత్రాలు, బంగారు గొలుసును ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ అధికారులకు అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం ఇవ్వగా.. చైర్మన్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

వీఆర్‌కు గుంటూరు ఎస్‌బీ డీఎస్పీ

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): అవినీతి ఆరోపణల దృష్ట్యా గుంటూరు జిల్లా స్పెషల్ బ్రాంచి (ఎస్‌బీ) డీఎస్పీ ఎ.సుభాష్‌ను ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపించారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ కె.రాజేంద్రనాథ్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఐదు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో సుభాష్ గుంటూరు ఎస్‌బీ డీఎస్పీగా వచ్చారు. మే 15న ఆయన బాధ్యతలు స్వీకరించారు. రెండు నెలల క్రితం గుంటూరు జిల్లా ఎస్‌బీపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఎస్‌బీ సీఐ నరసింహారావును వీఆర్‌కు పంపిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. సీఐతో పాటు డీఎస్పీపైనా విచారణ చేపట్టారు. గుంటూరు ఏఎస్పీ (క్రైం) శ్రీనివాసరావును విచారణ అధికారిగా నియమించారు. ఆయన విచారణ చేపట్టి, నివేదికను పోలీస్ ఉన్నతాధికారులకు అందజేశారు. అనంతరం సెప్టెంబర్ ఒకటిన పలు సబ్ డివిజన్ల పరిధిలోని ఏడుగురు ఏఎస్ఐలు, ఎనిమిది మంది హెడ్ కానిస్టేబుళ్లను పలు పోలీస్‌స్టేషన్లకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఇక వీఆర్‌లో ఉన్న నరసింహారావుపై గతనెల రెండో వారంలో సస్పెన్షన్ వేటు పడింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం డీఎస్పీ సుభాష్‌ను వీఆర్‌కు పంపిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు.

కొత్తపేట ఏఎస్ఐ సస్పెన్షన్

గుంటూరు జిల్లా తూర్పు సబ్ డివిజన్ పరిధిలోని కొత్తపేట పోలీస్‌స్టేషన్ (పీఎస్)లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తించే ఎన్.రవికుమార్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఇటీవల ఆయన ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో శుక్రవారం సస్పెన్షన్ వేటుపడింది. ఏఎస్ఐగా రవికుమార్ సుమారు ఏడాది నుంచి కొత్తపేట పీఎస్‌లో పనిచేస్తున్నారు.



తాతకు ప్రేమతో...

కీ.శే. కొండ్రు దేవదానం గారు M.A., M.Ed.,

రిటైర్డ్ హెడ్‌మాస్టర్ & కరస్పాండెంట్ బూధరన్ హైస్కూల్, తర్లుపాడు


జననం : 07-10-1941

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 525.20 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 27,685 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 855.80 అడుగుల వద్ద ఉంది.

సాగునీటి సమాచారం



తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శుక్రవారం 2,720 క్యూసెక్కులు విడుదల చేశారు. హైలెవల్ కాలువకు 176, బ్యాంక్ కెనాల్‌కు 780, తూర్పు కెనాల్‌కు 520, పశ్చిమ కెనాల్‌కు 85, నిజాంపట్నం కాలువకు 134, కొమ్మమూరు కాల్వకు 800 క్యూసెక్కులు విడుదల చేశారు.

సీఎం చిత్రపటానికి కాపు మహిళల అభిషేకాలు


ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలాభిషేకం చేస్తున్న కాపు మహిళలు

కారెంపూడి: కాపు నేస్తం అమలు చేస్తూ కాపు పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి కాపు మహిళలు శుక్రవారం రాత్రి క్షీరాభిషేకం, పుష్పాభిషేకాలు నిర్వహించారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి కాపు మహిళలు క్షీరాభిషేకం చేశారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూల మాల వేసి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. ఇంత వరకు ఎవరూ చేయని విధంగా కాపు మహిళల సంక్షేమం కోసం ప్రతి ఏటా రూ.15 వేలు అందిస్తుండడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య, కాపు ఏరియా ప్రాంత ఎంపీటీసీ బొమ్మిన సావిత్రి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాపు నేస్తం అందుకుంటున్న లబ్ధిదారులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు షఫీ మాట్లాడుతూ కారెంపూడిలో 706 మందికి వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం రూ.36 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్క కారెంపూడిలోనే 96 మంది కాపు మహిళలకు కాపు నేస్తాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీలాభాయితేజానాయక్, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, పల్నాడు జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, కాపు సంఘ పెద్దలు పలిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

BFO 2023 BEST FESTIVAL OFFERS

NISSAN వారి దసరా సంబరాలు
నేడే బుక్ చేసుకోండి – తక్షణ డెలివరీ పొందండి.
నిస్సాన్ మాగ్నెట్ కారులో 20 KMPL* అధిక మైలేజి, 16" అల్లోయ్ వీల్స్, DRL* లైట్స్, ORVMS, 205 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్, 336లీ బూట్ స్పేస్, 360 డిగ్రీస్ కెమెరా, క్రూజ్ కంట్రోల్, రియర్ ఏ/సి, బై ప్రొజెక్టర్ LED హెడ్ లాంప్స్, స్టీరింగ్ మౌంటెడ్ ఆడియో కంట్రోల్, 2 ఎయిర్ బ్యాగ్స్, 8" టచ్‌స్క్రీన్, వెహికల్ డైనమిక్ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, హిల్ అసిస్టెంట్, రివర్స్ సెన్సార్, రియర్ వైపర్, టైర్ ప్రెషర్ మానిటర్, షార్క్ ఫిన్ యాంటినా, స్కిడ్ ప్లేట్ ఫ్రంట్ గ్రిల్, ఫ్రంట్ బంపర్ క్లాడింగ్, 4 పవర్ విండోస్, పవర్ స్టీరింగ్ వంటి సదుపాయాలు కలవు. ఆటోమెటిక్ వెర్షన్‌లో కూడా లభిస్తుంది.



ఎక్స్ షోరూం ధర రూ. 5.99 లక్షలలో లభిస్తుంది
Benefits UPTO ₹97,000/-* (Includes Exchange Bonus)
అతి తక్కువ వడ్డీ రేటు 6.99%*
ఎక్స్ఛేంజ్ బెనిఫిట్ ₹40,000/-* వరకు
• స్పాట్ ఫైనాన్స్ • స్పాట్ డెలివరీ
EXPRESS NISSAN
విజయవాడ ✆7669056305 ; గుంటూరు ✆7669056304

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ APPSC, GROUP-II నూతన బ్యాచ్ ప్రారంభం. Subject Experts చేత అత్యుత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర: సిద్ధార్థ స్టడీ సర్కిల్, 4/1 బ్రాడీపేట, గుంటూరు. Ph: 7569674332

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥ శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt ✆8008145999

■ AP ఓపెన్‌స్కూల్ ద్వారా డైరెక్ట్ 10th ఒకే సం॥లో ఇంటర్(AllGroups)&B.A.,B.Com,B.Sc,BBA,BCA, MBA,MCA,B.Tech,M.Tech,Diploma,బ్రైట్‌కిడ్స్ స్కూల్, అమరావతిరోడ్డు, గుంటూరు. 7386406839

REAL ESTATE

PLOT FOR SALE

■ 11సెంట్లు రూ.7.5లక్షలకే అగ్గార్ ఉడ్ పై పెట్టుబడితో 8సం॥లలో 50లక్షల బై బ్యాక్ ఎగ్రిమెంట్‌తో రిజిస్ట్రేషన్, గుంటూరు జిల్లా, న్యూజెండ్ల మండలంలో. 9490517068

COMMERCIAL SALE

■ గుంటూరు అరండల్‌పేట 3/2 జైన్ టెంపుల్ ఎదురు, గ్రౌండ్ ఫ్లోర్ నందు సుమారు 950sft (Builtup area) కమర్షియల్స్‌కు అమ్మకానికి కలదు. 9885959888

LAND WANTED

■ గోరంట్ల ఏరియాలో స్కూల్ బిల్డింగ్ కొరకు ఒక ఎకరం స్థలం కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 7569208344, గుంటూరు.

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 9659057777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థ లలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

■ బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) సంప్ర॥ 7416484247

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) సంప్ర ✆ 945 945 3338

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ఎడిషన్ రూ. 475/- మాత్రమే ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే

WANTED

■ ప్రముఖ చిల్లీస్ ఎక్స్‌పోర్ట్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవము కలిగిన HR కావలెను. 8790190315

■ HDFC/ICICI/KOTAK/ AXIS వంటి ప్రైవేటు బ్యాంకులలో కం॥ ఆపరేటర్స్-5, క్యాషియర్స్-4, క్లర్క్స్-8, అకౌంటెంట్స్-7, మేనేజర్స్-6 అర్హతను బట్టి జీతం ఇవ్వబడును. 7386879373

■ గుంటూరు సిటీలో ప్రముఖ సంస్థలో పని చేయుటకు అనుభవం కలిగిన మగ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత: 10th వయస్సు 18 నుండి 50 సం॥లలోపు భోజన సౌకర్యం. 9059662297

■ రామచంద్రా బ్రదర్స్ ఫర్నిచర్ షోరూమ్స్‌లో పనిచేయుటకు క్యాషియర్స్ / రిసెప్షన్స్-6, Age:18-35, అకౌంటెంట్స్-2, స్టోర్ మేనేజర్స్-6, Age: 25-35 కావలెను. (4 సం॥ సేల్స్ మరియు మార్కెటింగ్ అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత) ✆ 99638 48003

■ వాచ్‌మెన్ కావలెను. గుంటూరులోని కమర్షియల్ కాంప్లెక్స్ నందు పనిచేయుటకు 40 సం॥ల లోపు భార్యభర్తలు కావలెను. (ఒ.సి.లకు ప్రాధాన్యత). గృహ వసతి కలదు. సంప్ర ✆ 98499 83681

■ జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ కావలెను. 9614455555

■ 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్న వారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్ Ltd కంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీసు వర్క్. సంప్ర: 9963255441

■ అకౌంట్స్ మేనేజర్, అకౌంటెంట్ కావలెను. బికాం, 5 సం॥లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, GST రిటర్న్స్ తెలిసిన వారికి ప్రాధాన్యత. రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

■ అరండల్‌పేటలోని ప్రముఖ ఆఫీసు నందు పని చేయుటకు ఇన్సూరెన్స్ రంగంలో అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. అ॥10th-డిగ్రీ, జీతం: 10,000 - 15000 ఆపైన. 8553875844

■ గుంటూరు పట్టాభిపురం మసీదు దగ్గర గల ప్రముఖ డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు లేడి స్టాఫ్(10th-డిగ్రీ) BDS డాక్టర్స్ కావలెను. 9704370825, 7989218919

■ సత్తెనపల్లి నందు ప్రముఖ బ్రిక్స్ కంపెనీలో వర్క్ చేయుటకు సీనియర్ వ్యాపార అనుభవం గల గుమాస్తాలు సీనియర్ డ్రైవర్లు కంపెనీలో/ఇంట్లో పనిచేయుటకు భార్యభర్తలు కావలెను ✆9440248483

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 7K to 10K. టైమింగ్స్ : 10 AM - 5.30PM Contact: ✆9848387179

■ యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రజాశక్తి దిన వార్తాపత్రిక కు ఆంధ్రప్రదేశ్‌లో ఆసక్తి కలవారు సంప్ర: 8309402820, 9866813074, 9849072372

■ స్మైల్ డెంటల్ క్లినిక్స్ నందు పనిచేయుటకు EHS నందు అనుభవం కలిగిన డేటా ఆపరేటర్ కావలెను. బృందావన్ గార్డెన్స్, గుంటూరు. 8919067356

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్ & ఇన్సూరెన్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్, శాలరీ + ఇన్సెంటివ్ + కమిషన్, నో ఎగ్జామ్ ఉస్‌రోల్ జాబ్ స్త్రీ/పు. 9849839400

■ ఆఫీసులు, షోరూంలు, షాపింగ్‌మాల్స్, లి॥ కంపెనీల్లో 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్న వారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్.ఓన్లీఆఫీస్‌వర్క్. 9010597395, 9888257398

■ కృష్ణ సాయి క్లాత్ శారీస్ నందు పనిచేయుటకు హెల్పర్లు పురుషులు/స్త్రీలు కావలెను. ఆకర్షణీయమైన జీతం సంప్ర॥ అశోక్‌నగర్, 4/1, గుంటూరు. 9885513844

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926

■ పీల్డ్ వర్క్ లేకుండా రియల్ ఎస్టేట్‌లో వర్క్ చేస్తూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. అందరూ అర్హులే అనుభవం లేనివారికి కూడా ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర: 9010320501

■ భారతీపేట గుంటూరులో ప్రతిరోజు క్రైస్తవ విజ్ఞాపన ప్రార్థన చేయగల స్త్రీ/పు॥ కావలెను. CNG+ పెట్రోల్‌కారు (Hundai 2021) అమ్మబడును. క్రైస్తవ పెళ్ళి సంబంధాలు కొరకు సంప్ర: 7989721270

■ గుంటూరు, అరండల్‌పేట నందు త్వరలో ప్రారంభం కానున్న ఫ్యాబ్రిక్ డిజైనర్ షోరూం నందు కంచిపట్టు శారీస్, డిజైనర్ ఫ్యాబ్రిక్స్ & మ్యాచింగ్స్, మెన్ షూటింగ్ & షర్టింగ్ విభాగాల యందు అనుభవం కలిగి వాక్‌చాతుర్యం గల యువతీ యువకులు కావలెను. టైలర్స్, బిల్లింగ్ ఆపరేటర్, స్టోర్ మేనేజర్, అకౌంటెంట్, హెల్పర్స్, సెక్యూరిటీ, క్లీనింగ్ స్టాఫ్ కావలెను. సం: 98858 44555

■ ఫైనాన్స్ ఇండస్ట్రీలో ఫీల్డ్ మరియు టెలికాలింగ్ కోసం కలెక్షన్ ఏజెంట్లు కావాలి స్థానం: గుంటూరు, విజయవాడ. బాకీ ఉన్న అప్పులు వసూలు చేయడానికి ఆన్‌సైట్ సందర్శనలను నిర్వహించండి. ఫీల్డ్ డేట్ వసూళ్లలో అనుభవం ఉంటే ప్రాధాన్యత ఇవ్వబడును. సం: 95570 27272, dhiraj.chiruvella@credresolve.com

■ రామకృష్ణ హోంకేర్ సర్వీసెస్ (AP NO-1) VJA, HYD శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, వంట/ ఇంటి పని, బేబీ కేర్ వర్కర్స్ కావలెను భో+వ+జీ: 15-21 వేలు ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 62812 08656, 62812 08600

■ ఇంటిపని, వంటపని చేయుటకు ఏ బాదర బందీ లేని మనిషి విజయవాడ సమీపంలోని తాడేపల్లి నందు పని చేయుటకు కావలెను. జీతం: 20,000/- ఉండటా నికి వసతితో ఇల్లు ఇవ్వబడును. ✆ 99662 28370

■ డ్వాక్రా మహిళలు, రిటైర్డ్, నిరుద్యోగులు పెట్టుబడి పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ చేసి ఇవ్వండి. డీక్లీ పేమెంట్, సబ్సిడీ లోన్స్ Ph: 9491993545

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీతం:18K. Ph:9640468899/ 9640258899

ఈ సెల్‌నెంబర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తెలుగుదేశం పార్టీ పని అవుట్

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు


సత్తెనపల్లిలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: ఎన్టీరామారావు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీని నారా చంద్రబాబునాయుడు లాక్కున్నాడని, ఆ పగ్గాలు లోకేష్‌కు వెళ్లకుండా నీకు అవకాశం వచ్చింది బాలకృష్ణా...ఆ సీట్లో కూర్చోమంటే కూర్చోవడం లేదని...ఎవరు కూర్చున్నా తెలుగుదేశం పార్టీ అవుట్ అని, తెదేపాను బతికించే శక్తి పవన్‌కల్యాణ్‌కు కూడా లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి) శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల వద్దకు వైఎస్సార్ సీపీ శ్రేణులు వెళ్లేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నారన్నారు. త్వరలో ఈ కార్యక్రమం జరుగుతుందని, అందుకు సంబంధించిన నిర్వహణకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. పార్టీ శాసనసభ్యులు, ఇతర మండల నాయకులు ప్రతి సచివాలయంలో ఒక రోజు గడుపుతారని, పార్టీ బలోపేతానికి జెండా ఆవిష్కరణలు, స్థానికులతో మమేకమవడం, ప్రభుత్వపరంగా అందించిన సంక్షేమాలు వివరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటిపై జెండా, ప్రభుత్వపరంగా అందించిన సంక్షేమ పథకాలు అందించడం లాంటి కార్యక్రమాలు, జగన్ కొనసాగితే ప్రజలకు జరిగే లబ్ధిని వివరించడం, చంద్రబాబునాయుడు పాలనకు, ఇప్పటి పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని వివరించడం, మళ్లీ జగన్ ఎందుకు కొనసాగాలో పార్టీ శ్రేణులకు స్థానికులకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం చాలా కీలకమన్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి, చల్లంచర్ల సాంబశివరావు, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు గీతాహాసంతి, పక్కాల సూరిబాబు, పట్టణ కన్వీనర్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

తెనాలి జిల్లా వైద్యశాల సందర్శన



తెనాలిఅర్బన్: తెనాలి జిల్లా వైద్యశాలను కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఢిల్లీ బృందం శుక్రవారం సందర్శించింది. మాస్కాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పొన్ను రాజు, డాక్టర్ సునీత తల్లిపిల్లల వైద్యశాలను పరిశీలించారు. చిన్నపిల్లలకు వైద్యశాలలో అందిస్తున్న సేవలను పరిశీలించడంతో పాటు వాటిపై ఆరా తీశారు. జాతీయ క్వాలిటీ నిబంధనలకు అనుగుణంగా అని వసతులు ఉన్నాయా లేదా అనే దానిపై సమీక్ష చేశారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి మాట్లాడుతూ రెండు రోజులు పాటు జిల్లా వైద్యశాలను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ డాక్టర్ మజీదా బేగం ఉన్నారు.

మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయం

వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, ఎంపీ మోపిదేవి


మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి, కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణారావు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభించనున్న 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాలను, జగనన్న పాలనను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పాల్గొన్నాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో నాక్ బృందం పరిశీలన


నాక్ బృందం సభ్యులను సత్కరిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల : మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ (ఎన్ఏఏసి) బృందం శుక్రవారం పరిశీలించింది. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రొఫెసర్‌లు ఎన్‌వీ కల్యాణకర్, బిస్వాంబర మిశ్రా, మెంబర్ కో ఆర్డినేటర్ డాక్టర్ టీఎం జోసఫ్‌లు కళాశాలకు చేరుకొని పరిశీలించారు. వీరికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ల్యాబ్, కంప్యూటర్ రూం, గ్రౌండ్, కళాశాలలో ఉన్న సౌకర్యాలు, కళాశాల నిర్వహణ తీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని బృంద సభ్యులు కలిశారు. వెనుకబడిన ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అన్ని రకాల ప్రోత్సహమిచ్చి చర్యలు తీసుకోవాలని పీఆర్కే కోరారు. బృందం సభ్యులను పీఆర్కే సత్కరించి అభినందించారు. అనంతరం పూర్వ విద్యార్థులను అభినందించారు. పూర్వ విద్యార్థులు, కళాశాల విద్యార్థులతో పీఆర్కే మాట్లాడారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కుర్రి సాయి మార్కొండారెడ్డి, పోలవరం ఎస్‌ఈ బి సుధాకర్, ఎంఈఓ వేముల నాగయ్య, రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ గాదె రామకృష్ణారావు, విశ్రాంత తహసీల్దార్ స్వర్ణకమలకరరావు, డాక్టర్ రామలింగారెడ్డి, కిరీటిరెడ్డి, వి రామనాథ్, టి నాగేశ్వరరావు, విశ్రాంత హెచ్‌ఎం నాగిరెడ్డి, డాక్టర్ కమలాసనరావు, ఇమ్మడిశెట్టి రామలింగేశ్వరరావు, ఎఎస్ఐ గౌస్ మొహిద్దీన్, జక్కా శ్రీనివాసరావు, కొమెర శ్రీనివాస్, రామతులసిలు కళాశాల అభివృద్ధికి రూ.15లక్షలు అందించారు.

జిల్లా వాలీబాల్ జట్లు ఇవే..


ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న తెనాలి డీవైఈవో ఎం నిర్మల

వేజండ్ల(చేబ్రోలు): స్థానిక వేజండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అండర్-17 బాల బాలికల జిల్లా వాలీబాల్ జట్టు ఎంపిక పోటీలు జరిగినట్లు హెచ్‌ఎం టి.విజయశ్రీ తెలిపారు. జిల్లా వాలీబాల్ జట్టు ఎంపిక కార్యక్రమాన్ని తెనాలి డీవైఈవో ఎం నిర్మల ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో సెలక్షన్స్ విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. ఉత్సాహభరితంగా జరిగిన పోటీలలో జిల్లా అండర్-17 జిల్లా వాలీబాల్ బాలిబాలికల జట్టును ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేశారు. బాలికల విభాగంలో ఎస్‌కె సోనీ, ఎం.సుమశ్రీ,, బి.మణిత, సిహెచ్ ప్రసన్న, ఎస్.దీప్తి, వై.లావణ్య, టి.సహీద, ఎస్‌కె బాసీరున్నీసా, డి.కీర్తన, సిహెచ్ మాధవి, టి.సాయిసుష్మ, టి.హెచ్.సుచరిత, జె.శ్రీలక్ష్మిలు ఎంపికయ్యారు. అలాగే బాలుర విభాగంలో చాంద్‌బాషా, వెంకటేశ్వరరావు, హుస్సేన్, సి.హెచ్.శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, టి.నాగూల్‌మీరా, మస్తాన్ షరీఫ్, సుధాకర్, కోటేశ్వరరావు, సీతారామయ్యలను ఎంపిక చేశారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, సీహెచ్ వినయ్‌కుమార్, ఎస్‌కే కరీముల్లా, మస్తాన్ రెడ్డి, నందకుమార్, రజనీనాయక్, ఎం రవి, స్థానిక పీఈటీ టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

- ఏపీసీపీడీసీఎల్ విజయవాడ చీఫ్ జనరల్ మేనేజర్ సుబ్బారావు
- అధికారులతో పలు అంశాలపై సమీక్ష


సమీక్షలో మాట్లాడుతున్న జనరల్ మేనేజర్ సుబ్బారావు, ఇఇ శ్రీనివాసరావు

నరసరావుపేట: విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయటం జరుగుతుందని ఏపీసీపీడీసీఎల్ విజయవాడ చీఫ్ జనరల్ మేనేజర్ డి.సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం సత్తెనపల్లి బస్టాండ్ సెంటర్‌లోని వాసవి కల్యాణ మండపంలో నరసరావుపేట డివిజన్ పరిధిలో ఉన్న సబ్ డివిజన్ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ ఆపరేషన్, మెయింటెన్స్‌కు సంబంధించిన అన్ని అంశాలపై అధికారులు, సిబ్బందితో సమీక్ష చేశారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలో ఎలక్ట్రికల్ ప్రమాదాలు, వాటి నివారణకు చర్యలు ఏవిధంగా తీసుకోవాలనే అంశంపై సమీక్ష చేశారు. విద్యుత్ వాడకందారుల పట్ల ప్రతి ఒక్క ఉద్యోగి జవాబుదారీతనంగా ఉండాలని, కార్యాలయానికి వచ్చిన వినియోగదారుని పట్ల మంచి ధోరణితో మెలగాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ వాడకందారులకు అంతరాయం లేకుండా విద్యుత్ ఇచ్చేందుకు మూడు జిల్లాల్లో అనేక నూతన విద్యుత్ ఉపకేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్క విద్యుత్ వాడకందారుడు బకాయిలు లేకుండా బిల్లులు చెల్లింపులు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల విద్యుత్ వాడకందారులకు రెండు వందల యూనిట్స్ వరకు జగ్జీవన్ జ్యోతి యోజన క్రింద ప్రభుత్వ సబ్సిడీ ద్వారానే ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లా సీనియర్ అకౌంట్స్ అధికారి కె.సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శ్రీనివాసరావు, వినుకొండ, సత్తెనపల్లి, నరసరావుపేట పట్టణ, రూరల్ సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ జట్టు ఇదే..


జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో ప్రిన్సిపాల్ సుచరిత, ఫిజికల్ డైరెక్టర్లు

చేబ్రోలు: స్థానిక సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం అండర్-19 జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక కోసం పోటీలు నిర్వహించారు. బాల బాలికల గుంటూరు జిల్లా కబడ్డీ జట్టు సెలక్షన్స్ ఉత్సాహంగా జరిగాయి. ప్రిన్సిపాల్ సుచరిత పోటీలను ప్రారంభించారు. 25 కళాశాలల నుంచి సుమారు రెండు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల కబడ్డీ జట్టుకు షాజనాబి, హరిత, పూర్ణశ్రీ, నందు, జోత్స్న, స్వాతి, యామిని, రేష్మ, బాల సైదులు, కే.దివ్యలను ఎంపిక చేశారు. అలాగే బాలుర విభాగంలో అబ్దుల్ భుమర్, సుబాని, బాలాజీ, శివ వంశీ, శివకృష్ణ, సాయి శివ, నాయక్, గోపి, నాగూర్‌వలి, మణికంఠరెడ్డి, లక్ష్మీనారాయణ, కరుణ్ కుమార్‌లు ఎంపికయ్యారు. ఎంపిక పోటీలకు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.కోటేశ్వరి, ఫిజికల్ డైరెక్టర్లు ఉదయభాస్కర్, శంకరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పద్మాకర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ఎన్‌సీసీ విద్యార్థి ప్రతిభ

ఫైరింగ్ పోటీల్లో మూడో స్థానం


బ్రాంజ్ మెడల్ సాధించిన రంగరాజును అభినందిస్తున్న స్కూలు యాజమాన్యం

చీరాల రూరల్: జాతీయ స్థాయిలో ఎన్‌సీసీ క్యాడెట్ ప్రతిభ చాటాడు. స్థానిక మరియమ్మపేటలోని సెయింట్ ఆన్స్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి పగడాల ఈశ్వర్ రంగరాజు ఎన్‌సీసీలో జాతీయ స్థాయిలో మూడో స్థానం సాధించాడు. బ్రాంజ్ మెడల్ అందుకున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక స్కూలు ఆవరణలో రంగరాజుకు అభినందన సభ నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా జేవియర్, వైస్ ప్రిన్సిపాల్ ఆరోగ్య మేరి, కరస్పాండెంట్ త్రీసా మాట్లాడుతూ తమ స్కూలుకు చెందిన విద్యార్థి ఎన్‌సీసీలో జాతీయ స్థాయిలో మూడో స్థానం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్ గొర్ల గోపినాథ్ మాట్లాడుతూ తల్‌సైనిక్ క్యాంపునకు ఎంపికైన ఈశ్వర్ రంగరాజు ఎంతో కష్టపడ్డాడని, స్కూల్లో ఎన్‌సీసీ ఏర్పాటు చేసిన రెండో ఏడాదిలోనే అద్భుతమైన ఘనత సాధించాడన్నారు. క్యాంపునకు ఎంపికైన నాటి నుంచి చీరాల, ఒంగోలు, తిరుపతి, కాకినాడ, రాజమండ్రి, హైదరాబాదుల్లో కఠోర శిక్షణ పొందినట్లు చెప్పారు. గతనెల 28న ఢిల్లీలో ఎన్‌సీసీ మైదానంలో జరిగిన పోటీల్లో 17 ఎన్‌సీసీ డైరెక్టరేట్‌లకు చెందిన 578 మంది ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొనగా రంగరాజు మూడో స్థానం సాధించాడని తెలిపారు. మేజర్ జనరల్ పీఎస్ నెహారవత్ చేతుల మీదుగా సేనా మెడల్ అందుకున్నాడని, ఈనెల 4న సికింద్రాబాద్‌లో డెప్యూటీ డైరెక్టర్ జనరల్ వీఎం రెడ్డి అభినందించి మెడల్ అందజేశాడని చెప్పారు. అలానే గుంటూరు గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతం 23 (ఏ) ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్, సిబ్బంది, విద్యార్థులు ఈశ్వర్‌ను అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు బోయిన ధనుంజయ, విజయ నిర్మల పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మార్టూరు: రోడ్డుపై వెళ్తున్న మహిళను ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది. ఈ ఘటన ద్రోణాదుల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ కే కమలాకర్ అందించిన వివరాలు.. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గద్దల అక్కమ్మ(52) గురువారం ఉదయం ద్రోణాదుల నుంచి నాగండ్ల వైపు వెళ్లే మార్గంలో నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో జే పంగులూరు మండలం రామకూరు గ్రామానికి చెందిన ఏటీ మణికంఠ బైక్‌తో ఢీకొట్టాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అక్కమ్మను బంధువులు గుంటూరు ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్టూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆమె భర్త యోహాను ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

మూడు రాజధానులతో రాష్ట్రం అభివృద్ధి

సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు మాదిగాని


గురునాథానికి సంఘీభావం తెలుపుతున్న దళిత, గిరిజన, ఉద్యోగ సంఘాల నాయకులు

చీరాల: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే గొప్ప లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానులు ఏర్పాటు చేశారని.. మూడు రాజధానులతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుందని సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాథం అన్నారు. శుక్రవారం చీరాల పర్యటనకు వచ్చిన ఆయనను చీరాల ప్రాంతంలో దళిత గిరిజన బహుజన, ఉద్యోగ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మూడు రాజధానులకు మద్దతుగా తాటికొండలో గత 1174 రోజులుగా గురునాథం ఆధ్వర్యంలో బహుజన పరిరక్షణ సమితి మద్దతుగా చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మూడు రాజధానుల ఏర్పాటు చారిత్రాత్మకమని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన చేస్తున్నారని చెప్పారు. నిరుపేదలకు నివాస కాలనీల్లో 55 వేల ఇళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. సీఎం ఈనెల 23న విశాఖపట్నం నుంచి పరిపాలన ప్రారంభించడం శుభపరిణామని చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి అన్ని రంగాల్లో ముందంజలో ఉండటాన్ని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు నిరాధార, అర్థరహిత ఆరోపణలను ప్రజలందరూ తిప్పికొడుతున్నారని వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మళ్లీ వైఎస్సార్ సీపీకి అధికారం ఇస్తారని చెప్పారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన బాధ్యతలు స్వీకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు రాజధానుల నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని వివరించారు.

తిరుపతమ్మ ఆలయంలో అభివృద్ధి పనులు

పెనుగంచిప్రోలు: జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న తిరుపతమ్మవారి ఆలయం వద్ద, మునేరు అవతల అమ్మవారి మామిడి తోటల్లో రూ.13.50 కోట్లతో ఇప్పటికే అభివృద్ధి పనులు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కృషితో శరవేగంగా జరుగుతున్నాయి. దీనికి తోడు అమ్మవారి వార్షిక కల్యాణం జరిగే స్థలం చుట్టూ రూ.1.50 కోట్లతో ప్రహరీ, సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణానికి టెండర్లు పూర్తి కావటంతో అధికారులు పనులు చేపట్టేందుకు మార్కింగ్ ఇచ్చారు.

తగ్గనున్న ట్రాఫిక్ కష్టాలు...

కల్యాణం జరిగే స్థలాన్ని అభివృద్ధి చేయటం ద్వారా నిత్యం అమ్మవారి దర్శనానికి వచ్చే వందలాది వాహనాల పార్కింగ్ సమస్య తొలగటంతోపాటు మైత్రి రోడ్డుకు ఈ స్థలాన్ని అనుసంధానం చేయటంతో గ్రామంలో ట్రాఫిక్ సమస్యలు కూడా తొలగనున్నాయి. సుమారు 5 ఎకరాలు మునేరు పక్కన ఉన్న ఈ స్థలం ఇరిగేషన్ వారి కింద ఉన్నది. దానిని ప్రభుత్వ విప్ ప్రత్యేక కృషితో దేవదాయ శాఖకు ఇరిగేషన్ శాఖ అప్పగించింది. ఈ స్థలంలోకి గ్రామం నుంచి వచ్చే మురుగు, వర్షపు నీరు, ఆలయం వద్ద నుంచి వచ్చే నీరు అంతా ఎక్కడ నిలవకుండా డ్రైనేజి నిర్మాణం చేపడుతున్నారు. మైత్రి రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇటీవలన గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ స్థలం అభివృద్ధి చేయటంతో అమ్మవారి వార్షిక కల్యాణానికి ఇబ్బందులు తొలగనున్నాయి. సుమారుగా ప్రతి ఏడాది లక్ష మందికి పైగా భక్తులు కల్యాణోత్సవానికి వస్తారు. చుట్టూ అపరిశుభ్ర వాతావరణం దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.